జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
ఆదివారం 9,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 10

## సుజోయ్ పాల్ కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 8 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ హనుమకొండకు శనివారం విచ్చేయగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిశారు.

హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గం మధ్యవర్తిత్వ కేంద్రం ఏర్పాటుపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు రాగా ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు.

# మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి




- నగర మేయర్ గుండు సుధారాణి
- జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలలో పాల్గొన్న మేయర్, కలెక్టర్

**వరంగల్ బ్యూరో, మార్చి 8 (ప్రజాజ్యోతి ) :**

మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధ్యం అవుతుందని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలలో నగర మేయర్, వరంగల్ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధ్యమవుతుందని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం జిల్లా సంక్షేమ అధికారి రాజమణి అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, అధికారులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మేయర్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ..

**వివరాలు 2లో..**

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి: కలెక్టర్



**నర్సంపేట/మార్చి 8(ప్రజాజ్యోతి )**

నర్సంపేట పురపాలక సంఘ కార్యాలయ పరిధిలో గల 24 వార్డులలో వాటర్ సప్లై పనితీరు గురించి, ఫిల్టర్ బెడ్, మరియు నర్సరీలను శ్రీమతి సంధ్యారాణి ఆదనపు జిల్లా కలెక్టర్ వరంగల్ (లోకల్ బాడిస్), పురపాలక సంఘ నర్సంపేట ప్రత్యేక అధికారి, ఈ.జోనా మున్సిపల్ కమిషనర్ నర్సంపేట తనిఖీ చేయడం జరిగింది. వేసవి కాల దృష్ట్యా నీటి సరఫరా పై వాటర్ పైప్ లైన్, చేతి పంపు, మంచినీటి బావి లను పర్యవేక్షణలో భాగంగాముగా తనిఖీ చేపట్టడం జరిగినది. ఇట్టి పర్యవేక్షణలో భాగంగాముగా వేసవికాలం సమీపిస్తున్నందున నీటి సమస్యల పైన 24 వార్డులలో పలు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నల్లా కనెక్షన్స్ ద్వారా పచ్చు వాటర్ రోజు తప్పి రోజు. నీటి సరఫరా చేయవలెను అని పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏదైనా నీటి సమస్య ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని మరియు వాటర్ ఇన్చార్జి. పర్క్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెన్, లిఖేజీ సిబ్బంది లకు తెలియపరచడమైనది. ఇట్టి విషయంలో ఎలాంటి అలసత్వం వహించిన మీ పైన శాఖపరమైన చర్యలు తీసుకోనబడును అని అన్నారు.

## కళ్ళ ముందే కుటుంబ సభ్యులంతా మునిగిండ్లు..

# కెనాల్ లోకి దూసుకెళ్లిన కారు..

**వరంగల్ బ్యూరో/పర్వతగిరి, మార్చి 8 (ప్రజాజ్యోతి):**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కొంకపాక రెవిన్యూ శివారు (తీగరాజుపల్లి) వద్ద ఘోర ప్రమాదం జరిగింది. కారు కెనాల్ లోకి దూసుకెళ్లి భర్త, కూతురు, కుమారుడు మృతి చెందారు. ప్రమాదం గమనించిన స్థానికులు భార్యను కాపాడగలిగారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ (30) కుటుంబ సభ్యులతో వరంగల్ లో నివాసం ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం స్వ గ్రామానికి వెళ్లి రావడానికి భార్య కృష్ణవేణి కూతురు చైత్ర (5), కుమారుడు చింటు (2) తో కారులో బయలు దేరారు. పర్వతగిరి మండల కొంకపాక రెవెన్యూ శివారు ప్రాంతం వద్దకు రాగానే ఛాతిలో నొప్పి వస్తున్నట్టు భార్యకు చెప్పాడు. వరంగల్ తిరిగి వెళ్లి హాస్పిటల్ లో చూపించుకున్న తర్వాతనే గ్రామానికి వెళ్దామని భార్య సలహా ఇచ్చింది. వెంటనే ప్రవీణ్ కారును వరంగల్ వైపు తిప్పి కొద్ది దూరం ప్రయాణించాడు. చాతిలో నొప్పి..

**2లో..**








## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న విప్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

### – యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు



మరిపెడ,మార్చి08(ప్రజాజ్యోతి) డోర్నకల్ నియోజకవర్గ వ్యాపితంగా వివిధ మండలాల్లో హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు ఇవ్వలేదు గత పాలకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదని అని యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ వివరించారు. అనంతరం యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ పాఠశాలలు సర్వే నిర్వహించడం జరిగింది. సర్వేలో వచ్చిన విద్యార్థుల సమస్యలను యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేసి పూర్తిస్థాయిలో విచారణ జరిపి విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది ప్రత్యేకంగా ఎమ్మెల్యే నిధి నుండి వారు నిధులు విడుదల చేశారు .మరిపెడ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ నా మీద ఉన్న నమ్మకంతో విద్యార్థుల కు కావలసిన మైనర్ రిపైర్స్ పనులు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థులకు మా ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు ఉన్న అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారు అన్నారు. వీరబాబు మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ఇది ప్రజలు కోరుకునే పాలన మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ప్రజలతో పాటు విద్యార్థులను పై ప్రత్యేక దృష్టి పెట్టి స్థానిక సమస్యల పైన వారు చేస్తున్న కృషికి యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అభినందిస్తుందని వీరబాబు అన్నారు. ఎప్పటికీ ఇలాగే విద్యార్థుల సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కృషి చేయాలని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినందుకు విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తా ఉన్నామని వీరబాబు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ టౌన్ నాయకులు సోహెల్,ప్రణయ్,శ్రీకాంత్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



**చిట్యాల ( ప్రజా జ్యోతి) మార్చి 8:**

, మండలంలోని నైన్ పాక ఎంపీపీ ఎస్ లో మహిళ దినోత్సవం ప్రధానోపాధ్యాయులు పాముకుంట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హసీనా ఉపాధ్యాయురాలని విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ ప్రపంచంలో స్త్రీ లేనిదే మనుగడ లేదని స్త్రీ యొక్క శక్తి అత్యంత గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంసుందర్ సదానందం విక్రముద్దీన్ రాజేష్ సిఆర్పి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి..




**వరంగల్ బ్యూరో, మార్చి 8 (ప్రజాజ్యోతి ):** మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధ్యం అవుతుందని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలలో నగర మేయర్, వరంగల్ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధ్యమవుతుందని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం జిల్లా సంక్షేమ అధికారి రాజమణి అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, అధికారులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మేయర్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి చెందడమే కాకుండా పిల్లలను కిశోర బాలికలను కూడా ముందుకెళ్లేలా కార్యక్రమంలో చేపట్టాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో లక్ష మంది మహిళలతో పెద్ద ఎత్తున మహిళా దినోత్సవం నిర్వహించి, మహిళలకు కానుకగా కొన్ని పథకాలు స్వీకారం చుట్టడం జరిగిందన్నారు. మహిళల సంక్షేమ ధ్యేయంగా ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు చెప్పడం జరిగిందని అందులో భాగంగానే బస్సు సిలిండరు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు మరియు మహిళలకు ఇండ్లు నిర్మించుకొనుటకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. మాజీ ప్రధాని ఉక్కుమనిషి ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకొని మహిళా శక్తి పథకాన్ని శ్రీకారం చుట్టి మహిళలను కోటీశ్వరులుగా చేయడమమే లక్ష్యంగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. 600 ఆర్టిసి బస్సుల్లో 150 ఆర్టిసి బస్సులను మహిళ సంఘాలకు నిర్వహణకు అప్పజెప్పడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. మానవునిగా ఆలోచిస్తే మహిళా పురుష లింగ అసమానత్వం ఉండదని, మహిళల పట్ల సభ్య ప్రవర్తన జరగదని కలెక్టర్ అన్నారు. భారత రాజ్యాంగంలో లింగ సమానత్వాన్ని ప్రాథమిక విధిగా చేర్చి తీసుకొని పలు చట్టాలు రూపొందించా రన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. వరంగల్ జిల్లాలో మంచి పర్యావరణ ఉందని, మంత్రివర్యులు, ఎక్కువమంది ప్రజాప్రతినిధులు మహిళలు ఉన్నారని, వరంగల్ జిల్లాలో 60 శాతంకు పైగా మంది ఉద్యోగులున్నారన్నారు. సానుకూలతను పెంచుతూ ప్రతికూలతను తగ్గిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడు అందిస్తూ ముందుకెళ్లాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ సంవత్సర మహిళ దినోత్సవ అంశమైన ఎక్సెలరేట్ యాక్షన్ టు వర్క్స్ వుమెన్ అండ్ యాంగ్ చిల్డ్రన్ (మహిళలు మరియు చిన్న పిల్లలపై చర్యను వేగవంతం చేయండి)ను దృష్టిలో ఉంచుకుని సమాజం మరియు ప్రతి వ్యక్తి యొక్క శ్రేయస్సు కోసం మనం మనల్ని మనం అంకితం చేసుకుందామని కలెక్టర్ పిలువునిచ్చారు. పిల్లలకు విద్యాపరంగా ఉన్నతమైన విద్య అందించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, ఆరోగ్యపరంగా మహిళలతోపాటు గర్భవతులకు బాలింతలకు పౌష్టిక ఆహార అందించి ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. జిల్లాలో మహిళా అధికారుల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో వెళు తుందన్నారు. సంస్కారం కలిగిన భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. మహిళలతో సృష్టి మనుగడ సాధ్యమవుతుందని వారిపై వివక్షత లేకుండా అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలకు షాలువలతో సత్కరించి ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన మహిళలకు జ్ఞాపికాలు, ప్రశంసా పత్రాలు కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు అందించారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ సిబ్బంది, అంగన్వాడి లచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అంతక ముందు మేయర్, జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు అధికారులు కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ,స్థానిక కార్పొరేటర్లు సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ వసుధ, సిడిపిఓలు అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ పై మేయర్, కలెక్టర్, అదనపు కలెక్టర్లు అధికారులు తదితరులు సంతకాలు చేశారు.

### కళ్ళ ముందే కుటుంబ సభ్యులంతా మునిగిండ్లు..

# కెనాల్ లోకి దూసుకెళ్లిన కారు..

పెరగడంతో బ్రేక్ మీద వేయాల్సిన కాలును ఎక్స్ లెటర్ పైన వేయడంతో కారు వేగంగా దూసుకెళ్లి కెనాల్ లో పడింది. కెనాల్ పడే క్రమంలో కృష్ణవేణి వైపు ఉన్న డోర్ ఓపెన్ అయ్యింది. పక్కనే ఉన్న రైతులు తాడు అందించారు కొడుకుతో బయటకు వచ్చింది. అక్కడే ఉన్న స్థానికులు కృష్ణవేణిని కాపాడగలిగారు. చేతిలో ఉన్న కొడుకు అప్పటికే నీళ్లు మింగి కోన ఊపిరితో ఉండటంతో హాస్పిటల్ తరలించే లోపే మృతి చెందాడు. ప్రవీణ్, అతని కూతురు నీళ్లలో కొంత దూరం కొట్టుకు పోయారు. స్థానికులు వారిని బయటికి తీసే లోపే మరణించారు. సంఘటన స్థలానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం సంబంధిత అధికారులతో మాట్లాడి సహాయక చర్యలు ముమ్మరం చేశారు. పర్వతగిరి మండల తహసిల్దార్ వెంకటస్వామి, రెవిన్యూ సిబ్బంది, మామునూర్ ఏసిపి తిరుపతి, పర్వతగిరి సీఐ బి రాజగోపాల్ పర్వతగిరి, సంగెం, ఐనవోలు ఎస్సైలు బి ప్రవీణ్ ఎల్ నరేష్ పి శ్రీనివాస్, పరదగిరి పోలీస్ సిబ్బంది సుందర్లాల్ మురళి రబ్బాని రాజు వేణు ఆశీర్వాదం






తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని మృతులను పోస్ట్ మార్టన్ కోసం తరలించారు. కెనాల్ ప్రాంతంలో నిత్యం ప్రమాదాలు జరిగి ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని స్థానికులు వాపోతున్నారు సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నిత్యం ఇదే చోట ప్రమాదాలు జరుగుతున్నాయి ఎస్సారెస్పీ కెనాల్ ఎలాంటి సేఫ్టీ లేకపోవడంతో మూలమలతల తిరిగే వెహికల్ పక్క వెళ్లి కెనాల్ లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం ఇదే తరహాలో వరంగల్ నుండి వస్తున్న కారు కెనా

## మహిళా దినోత్సవం సందర్భంగా చీరల పంపిణి



**హసన్ పర్తి, మార్చి, 8(ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో శ్రామీక మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ అద్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించుకొని 35 మంది మహిళలకు చీరల పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర అద్యక్షులు రౌతు రమేష్ కుమార్,రాష్ట్ర ఉపాద్యాక్షులు చుంచు రాజేందర్ , జిల్లా కార్యదర్శులు మేకల అనిత,చుంచు నరేష్,లత,మరియ తదితరులు పాల్గోన్నారు.

## హసన్ పర్తి మండల కేంద్రంలో ఘనంగా జాతీయ మహిళ దినోత్సవం



**హసన్ పర్తి, మార్చి, 8(ప్రజాజ్యోతి):**
మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హసన్ పర్తి మండల కేంద్రంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోరుక. పూల మరియు మండల మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బత్తుల. స్వాతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక. సరళ మరియు 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా... సంగెం గ్రామ ప్రజలు




**సంగెం,మార్చి08(ప్రజాజ్యోతి):**
ఇటీవల అనారోగ్యంతో సంగెం గ్రామానికి చెందిన గుండేడి భాస్కర్ ఆకస్మికంగా మరణించడంతో ఆ కుటుంబానికి అండగా ఉండాలని దాతల సహాయంతో ఒక క్వింటా సన్నబియ్యాన్ని సేకరించి గ్రామంలో దాతల సహకారంతో ఆ నిరుపేద కుటుంబానికి అందించారు. అందులో భాగంగా ఆ కుటుంబానికి నేనున్నానంటూ ముందుకు వచ్చి మృతుడి మూడోరోజు భోజనం ఖర్చు నిమిత్తం మొత్తం ఖర్చు మునుకుంట్ల రవి పదిహేను వెయ్యిల రూపాయలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాతలు పులి రాజశేఖర్,మునుకుంట్ల రవి,వల్లంపట్ల సంపత్ కుమార్,బిట్లసత్యనారాయణ,రొట్టె యాకయ్య,కావటి సాంబయ్య,గుండేటి చిన్ని,గుండేటి రాజ్ కుమార్,ఎం. డి. జబ్బర్ పాష,గుండేటి మధుకర్,మునుకుంట్ల రంజిత్,గుండేటి కృష్ణ,గుండేటి బంటి,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### - మహిళా సాధికారతే లక్ష్యం



**రాయపర్తి ,మార్చి, 8(ప్రజాజ్యోతి):**
మహిళా దినోత్సవ వేడుకలు. పాలకుర్తి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహణ. పాలకుర్తి నియోజకవర్గంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం శాసనసభ్యులు యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్ చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ నాయకులు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్లాక్ మరియు వివిధ మండల మహిళా అధ్యక్షులు, మహిళా నాయకులు పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మహిళా శక్తికి సూచకంగా పలువురు మహిళా నాయకులను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం నుండి బ్లాక్ మరియు వివిధ మండలాల మహిళా అధ్యక్షులను మహిళ నాయకులను ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళల సమాజ హితం కోసం వారి కృషిని ప్రశంసిస్తూ, నాయకత్వ పాత్రలో ఉన్న ప్రతి మహిళను ప్రోత్సహించారు. తొర్రురు బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్ మాట్లాడుతూ సన్మానిస్తున్న మహిళా నాయకులు సమాజంలో మార్పు తీసుకువచ్చే శక్తిగా నిలుస్తారని. పాలకుర్తి నియోజకవర్గంలో మహిళల హక్కులను, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు మా నాయకత్వం అంకితభావంతో పని చేస్తుందని తెలిపారు. వివిధ మండల మహిళా అధ్యక్షులు మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగి ంచుకోవాలి. రాజకీయా ల్లో, సామాజిక రంగాల్లో మహిళల పాల్గొనటాన్ని ప్రోత్సహించాలి. మహిళా శక్తి వెలుగులోకి రావాలి, ప్రతి మహిళ ముందుకు రావాలి. పార్టీ మాట్లాడుతూ పార్టీలో మహిళల ప్రాధాన్యత పెరుగుతోంది. మహిళల రక్షణ, అభివృద్ధికి పాలకుర్తి నియోజకవర్గ నాయకత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది.

## దామెర ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు




**దామెర, మార్చి 8 (ప్రజాజ్యోతి):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్ దామెర సెక్టార్, దామెర గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు సూపర్వైజర్ జే రాణి అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు చిన్నారులు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ రాణి మాట్లాడుతూ .. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రాణిస్తున్న.. వారికి ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి ముందుకు వెళ్లే వారే విజయ శిఖరాలు చేరుకుంటారని ప్రతి మహిళ తనను, తన కుటుంబాన్ని తన వృత్తిని బ్యాలెన్స్ చేసుకొని వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సమాజాభివృద్ధి కోసం ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా సమాజ సేవలో విశేషంగా కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అంగన్వాడీ చిన్నారులకి , మహిళలకు మిఠాయిలు తినిపించి భవిష్యత్ తరాలకు మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దామెర సెక్టార్ సూపర్వైజర్ రాణి అంగన్వాడి టీచర్స్ వనజ, గౌరీ, రమ, కోమల, ఆశా కార్యకర్తలు శైలజ సుజాత, లీలా రాణి, కవిత , శ్రీదేవి, పంచాయతీ సిబ్బంది రమ, సంగీత, శైలజ, హిమా, స్వర్ణ లత, అంగన్వాడి ఆయాలు విజయ, సుభద్ర, నిర్మల, కొమరమ్మ, పద్మ,తల్లులు అంగన్వాడి చిన్నారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## సుబ్బక్కపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### - లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సర్వేంద్రియాణాం నయనం ప్రధానం



**టేకుమట్ల మార్చి, 8(ప్రజాజ్యోతి):**
టేకుమట్లమండలంలోని సుబ్బక్కపల్లి గ్రామంలో ఆర్ఎంపి %d% పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి గొల్లెపేల్లి సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారిచే ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్వేంద్రియాణాం నయనం ప్రధానం కంటి వైద్య శిబిరానికి గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వందమంది పేషంట్లకు కంటి పరీక్షలు నిర్వహించి 40 మంది పేషెంట్లకు కంటిలో పొరలు, శుక్లములు వచ్చినట్లుగా గుర్తించి వారిని హైదరాబాదులోని పుష్పగిరి కంటి హాస్పటల్ నందు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేపిస్తామని లయన్స్ క్లబ్ జనరల్ సెక్రటరీ అప్తాలామిక్ గుంటోజు వెంకన్న తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఉచిత కంటి పరీక్షలు ప్రతి సంవత్సరం మా గ్రామంలో నిర్వహించాలని గొల్లెపేల్లి సంతోష్ మరియు లయన్స్ క్లబ్ వారిని గ్రామ ప్రజలు కోరడం జరిగింది అనంతరం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**హసన్ పర్తి, మార్చి, 8 (ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో వర్ధన్నపేట నియోజకవర్గ నాగరాజు మరియు హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి. వెంకట్రాం నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పెంబర్తి గ్రామంలో రోడ్ల నిర్మాణం పనులను ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షులు. తాళ్లపల్లి రమేష్,మాజీ సర్పంచ్ మండల మహిళా అధ్యక్షురాలు జోరుక పూల,మాజీ ఉపసర్పంచ్ లు సుధాకర్ సునీల్, గ్రామ సీనియర్ నాయకులు సునీల్,దేవరాజ్,సాంబయ్య, గోపాల్, తిరుపతి, మహేందర్,స్వామి, రాజబాబు, రంజిత్, విజయ్, సుజిత్, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌరం. చరణ్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**హసన్ పర్తి, మార్చి-08 (ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండల అర్వపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందించిన ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేసి నివాళులు అర్పించిన మహేందర్ రెడ్డి.

# చేనేత వస్త్రాలతో మహిళా కార్మికులకు సన్మానం

**హసన్ పర్తి, మార్చి, 8 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హసన్ పర్తి 66వ డివిజన్ గ్రామపంచాయతీ వద్ద మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చేనేత వస్త్రాలు అందజేసి, స్వీట్లు పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ కురుమూర్తి శివకుమార్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, రైల్వే బోర్డు మెంబర్స్ మేకల హరిశంకర్, దాసరి రాజు, హసన్ పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, మాజీ మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వర రావు, ఎర్రగట్టు గుట్ట దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడు సుమన్, ఆర్మీ శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శి దాట్ల సునీల్ ,పెద్దమ్మ కుమారస్వామి, శీలం బిక్షపతి, మహిళా మోర్చా నాయకులు గుడిశాల లలిత, మీసరకొండ సాంబయ్య, రాజేందర్,కుంభకర సాయి, శివకృష్ణ,రవితేజ పాల్గొన్నారు.



# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యూత్ పార్లమెంటు పోటీలు


**- కేయులో మార్చి 12,13న నిర్వహణ**




**వరంగల్ సిటీ, మార్చి 8 (ప్రజాజ్యోతి):** కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మార్చి 12, 13వ తేదీల్లో జిల్లాస్థాయి "వికసిత యువభారత్ యువ పార్లమెంట్" పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమ ప్రచారంలో భాగంగా నగరంలోని ఏవివి జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ మరియు స్థానిక యువతను ఉద్దేశించి యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఈసం నారాయణ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే మీరు మై భారత్ పోర్టల్ లో ఒక నిమిషం నిడివిగల వీడియోని అప్లోడ్ చేసి నమోదు చేసుకోవాలి. ఈ ఎన్రోల్మెంట్ అయిన వెంటనే ఒక స్క్రీనింగ్ జరిగి మీకు మెసేజ్ వస్తుంది దాని ద్వారా మీరు కాకతీయ యూనివర్సిటీలో జరిగే జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్లో పాల్గొంటారు. ఇందులో విజేతలు అయిన వారు స్టేట్ లెవెల్ ఆ విధంగా నేషనల్ లెవెల్ కెళ్ళి చట్టసభలో కూర్చుని మీ యొక్క గొంతుకను యువర్ వాయిస్ గా వినిపిస్తూ పార్లమెంటు సమావేశంలో పాల్గొనే అవకాశం లభిస్తుందని ,మోడీ కల అయిన 2047 కల్లా భారతదేశ అభివృద్ధి చెందిన దేశంగా "వికసిత్ భారత్" గా చూడాలి అని అనుకుంటున్నాం. కావున యువశక్తి అంతా ముందుకు వచ్చి మీ యొక్క అత్యంత విలువైన ఆలోచనలని పంచుకోవాలని తద్వారా ప్రధానిని కలిసే ఆ విశేషమైన అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. 18 నుంచి 25 మధ్యలో ఉన్న యువతి యువకులందరూ ఎన్ఎస్-ఎస్, ఎన్సిసి, ఎన్వైకే వారే కాక చదివిన వాళ్ళు, చదువు రాని వాళ్ళు కూడా యువకులై ఉంటే చాలు మీరు ఈ పోర్టల్ ద్వారా మీ వీడియోని అప్లోడ్ చేసి ప్రోగ్రాంలో పాల్గొనగలరని కోరారు. అలాగే ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా "మహిళల చైతన్యం సమాజాభివృద్ధి" పై కార్యక్రమం నిర్వహించి కాకతీయ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాధికను సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏ వి వి కళాశాల డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్, ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు, సీనియర్ వాలంటీర్లు యువత పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం

**- నేటి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి**




**భీమదేవరపల్లి మార్చి, 8(ప్రజాజ్యోతి):** నేటి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ కోరారు. శనివారం ముల్కనూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనిల్ మాట్లాడుతూ స్థానిక ప్రజా గ్రంథాలయం లో ఆదివారం 9 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు ఎన్ఎస్ఎస్ , రెడ్ క్రాస్ వారి పర్యవేక్షణలో మండలంలోని ఆరోగ్యవంతులైన యువతీ యువకులు తమ యొక్క రక్తం దానం చేసి ప్రాణాపాయస్థితిలో ఉన్న వ్యక్తులకు పునర్జన్మ ఇవ్వండి .సమాజానికి ఎంతో ఉపయోగపడే ఇట్టి కార్యక్రమాన్ని యువత పెద్ద ఎత్తున పాల్గొని ఆదర్శంగా నిలవాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ కోరారు. రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం చేయి చేయి కలుపుదాం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అన్నారు.

# "విద్యాభారతి హైస్కూల్"... లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**-మాతృమూర్తులకు పాదపూజ చేసి ఆశీస్సులు తీసుకున్న విద్యార్థులు**



**సంగెం,మార్చి, 8(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని విద్యాభారతి హైస్కూల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రిన్సిపల్ పాఠశాల మధు ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క మాతృమూర్తులకు విద్యార్థులు పాదపూజ చేసి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... నేటి సమాజంలో మహిళల యొక్క పాత్ర ఇంటికి సమాజానికి చేస్తున్న సేవలు గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. సమాజంలో మహిళ పాత్ర చాలా గొప్పదని మహిళలు లేకపోతే మానవ మనుగడ లేదన్నారు. మహిళలు ప్రతి రంగంలో ధైర్యంగా ముందుకు వెళ్లాలని అన్నారు. పాఠశాల మహిళ ఉపాధ్యాయులను కూడా సన్మానించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎం. చంద్రావు,ఎమ్. రాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్,సురేష్,రాజు, ఉష,జ్యోతి,స్వప్న, మధులిత,సంధ్య,మౌనిక, హారిక,అనిత, భవాని,విద్యార్థులు,మాతృమూర్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా లోకానికి వందనం

**-కాంగ్రెస్ మండలాధ్యక్షులు మహేందర్ రెడ్డి**



**హసన్ పర్తి, మార్చి08(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నాగారం గ్రామపంచాయతీ కార్యదర్శి. ఏఎన్ఎం. ఆశావర్కర్లను. మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళలను సన్మానించిన హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి. మాట్లాడుతూ సాధికారత, లింగసమానత్వం సాధించే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిలోనూ మహిళలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని గుర్తుచేశారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు పేర్కొన్నారు. సృష్టికి మూలం, జగతికి ఆధారం, అలుపెరగని శ్రమతత్వంతో పనిచేస్తున్న నారీశక్తికి మహేందర్ రెడ్డి ప్రత్యేక వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామపంచాయతీ కాంటెస్ట్ అభ్యర్థి. చంద్రరాజు సంతోష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు




**వెంకటాపురం,మార్చి, 8(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సుమారు 250 మంది మహిళలతో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి భారీ ర్యాలీగా బయలుదేరి కాఫెడ్ ప్రాంగణానికి చేరుకుంది. ఆటపాటలు,నృత్యాలు,కరాటే విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైల్డ్ డెవలప్మెంట్ అథారిటీ నుండి హరికృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిడెం సాంబశివరావు,మాజీ ఎంపీటీసీ కొండపర్తి సీతాదేవి తదితరులు హాజరై కాఫెడ్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. పలువురు మహిళల ప్రతిభను గుర్తించి సన్మానించడం జరిగింది. అతిథులు మాట్లాడుతూ.. ఒక స్త్రీ తల్లిగా,చెల్లిగా,సతీమణిగా సంసారాన్ని కొనసాగిస్తూ, రాజకీయ,ఉద్యోగ,ఇతర వృత్తులను నిర్వహిస్తూనే ఈ దేశానికి సంపద పెంపొందించడంలో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. మహిళలు పురుషు లతో పాటు సమానంగా అన్ని రంగాలలో మహిళ సాధికారత సాధించాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మహిళా దినోత్సవ కేక్ కటింగ్ చేసి మహిళలకు బహుమతులు ఇచ్చి వారిని ప్రోత్సహించడం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**చిట్యాలమార్చి, 8(ప్రజాజ్యోతి):** మండలంలో వివిధ ప్రభుత్వ ప్రైవేటు రాజకీయ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాట్రేవుల ఐలన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐ మల్లేష్ యాదవ్ పాల్గొని మహిళలకు మహిళ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించి మెమొంటోళ్లు అందజేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**కొడకండ్ల /జనగామ, మార్చి, 8(ప్రజాజ్యోతి):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని నర్సింగాపురం గ్రామంలో గ్రామ పంచాయితీ ఆవరణలో గ్రామ కార్యదర్శి గంట శ్రీనివాస్ ఆధ్వర్యంలో, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనస శ్రీనివాస్, పార్టీ నాయకులతో కలిసి అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాల సీఏలు, వివోఏ లు గ్రామానికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ వారిని శాలువాలతో సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్తక సంఘ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**గణపురంమార్చి, 8(ప్రజాజ్యోతి):**
గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ లో
శనివారం రోజున మహిళా దినోత్సవం సందర్భంగా వర్తక సంఘం ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు అయితు రమేష్ గారు, అధ్యక్షులు పుట్టపాక కిరణ్ అధ్యక్షతన వర్తక సంఘం ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో మన చెల్పూర్ గ్రామపంచాయతీలో పనిచేసే మహిళలను శాలువాతో ఘనంగా గౌరవించడం జరిగింది చెల్పూరు పంచాయతీకి కొత్తగా వచ్చిన కార్యదర్శి ముక్కెర హేమంత్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది అలాగే వర్తక సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ చిటికేసి రవీందర్ టీచర్ ఉద్యోగం వచ్చిన సందర్భంగా వారిని కూడా సన్మానించడం జరిగింది..అలాగే వీరు అందరూ కలిసి నిత్య జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ? ఈ కార్యక్రమం లో పాల్గొన్న ముఖ్య నాయకులు %గౌ %గౌరవ అధ్యక్షులు ముప్పిడోజు రమేష్ బొడిగా చంద్రమౌళి సూర సంతోష్ ప్రధాన కార్యదర్శి నానబోయిన అశోక్ కోశాధికారి పాత రవీందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముప్పిడోజు రాజు ఆవుల శంకర్ క్యాతారసి సంతోష్ పాల్గొని విజయవంతం చేసినారు.

## సెయింట్ పీటర్స్ పాఠశాలలో 2.వ రోజు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు




**భూపాలపల్లి టౌన్, మార్చి, 8(ప్రజాజ్యోతి):**
భూపాలపల్లి పట్టణంలోని సెయింట్ పీటర్స్ హై స్కూల్ నందు, శుక్రవారం నుండి రెండు రోజులపాటు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులలో గల సాంస్కృతిక నైపుణ్యాలను గుర్తించడం కోసం, పాఠశాలలో ఆర్ట్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెయింట్ పీటర్స్ పాఠశాల డైరెక్టర్ జాన్ థామస్ హాజరయ్యారు. జాన్ థామస్ మాట్లాడుతూ, పిల్లల కు చదువుతోపాటు క్రీడలు, నృత్యాలు వంటివి ముఖ్యమని, ఇవి మానసిక ఆహ్లాదాన్ని కలగజేస్తాయని తెలిపారు. అలాగే ప్రస్తుత కాలంలో విద్యార్థులు ఆటలకు పాటలకు దూరంగా ఉంటూ మొబైల్ ఫోన్లకు బందీలుగా మారారని ఇట్టి విషయాన్ని తల్లిదండ్రులు గమనించి పిల్లలను చదువుతోపాటు ఆటలకు పాటలకు దగ్గర చేయాలని తెలిపారు. చివరగా మహిళా దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ జోసెఫ్, బినా,బోని మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సృష్టికి మూలం మహిళ

**- స్త్రీని గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత**
**- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గాదె అశోక్ రెడ్డి**
**విశ్రాంత మహిళ ఉద్యోగులకు ఘన సన్మానం**



**మరిపెడ, మార్చి, 8(ప్రజాజ్యోతి):**
సృష్టికి మూలం మహిళ అని, ప్రతి మనిషి జీవితం మహిళలు ప్రసాధించినవేనని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గాదె అశోక్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ గదిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత మహిళ ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అశోక్ రెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళలు అని, మహిళలు లేనిదే సృష్టిలేదన్నారు. స్త్రీలను అన్ని వేళలా గౌరవించే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ఓర్పు సహనం కుటుంబ ఎదుగుదలలో మహిళల పాత్ర గొప్పదని తెలిపారు. మహిళా భాగస్వామ్యం లేకుండా సమాజం అభివృద్ధి చెందదన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపారమైందన్నారు. అనంతరం విశ్రాంత మహిళ ఉద్యోగులకు నడక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి గోడిశాల వీరయ్య, గౌరవ అధ్యక్షులు వై.రామూర్తి, కోశాధికారి కొమురయ్య, కార్యదర్శి జి. వెంకన్న, ఉపాధ్యక్షులు షేక్.మదార్, కార్యవర్గ సభ్యులు భాషిపంగు వెంకన్న, ప్రేమలత,కమల, ఉషప్రియ, మణి, చాంద్ బీ,పాపయ్య, బాల్యానాయక్, పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను విస్మరిస్తున్న పాలకులు

**- భూ కబ్జాదారులకు వంత పాడుతున్న అధికారులు**
**- ఎయిర్ పోర్టు భూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలి**
**- నగర సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం**
**- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట/మార్చి, 8(ప్రజాజ్యోతి):**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి వినాశనకర విధానాలతో పాలన కొనసాగిస్తున్నాయని ఈ క్రమంలో ప్రజా సమస్యలు పేరుకుపోయి పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఏకైక మార్గమని అందుకు అనుగుణంగా కార్యకర్తలు నగర ప్రజలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)– ఎంసిపిఐ(యు) వరంగల్ నగర ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జనాభాపరంగా దినదినాభివృద్ధి చెందుతున్న వరంగల్ నగరంలో పేద మధ్యతరగతి ప్రజలు నివసించే కాలనీలు సమస్యలతో విలయతాండవం చేస్తున్న పట్టించుకునే నాధుడే లేడని, ఎన్నికల హామీలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారాయని రాష్ట్రానికి వరంగల్ పట్టణాన్ని రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పి కనీసం నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని పైగా వివిధ రకాల ప్రభుత్వ భూములు ప్రభుత్వ అధికారుల అన్నదండలతో యదేచ్చగా ఆక్రమించి అమ్మకాలకు కొనుగోలుకు పాల్పడుతున్న భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారని పేదల నివాస స్థలాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మామునూరు ప్రాంతంలో ఎయిర్ పోర్టు అనేక పోరాటాల ఫలితంతో ప్రకటించినప్పటికీ నిర్వాసితులకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని 2013 భూ సేకరణ చట్టాన్ని వర్తింపజేసి నిర్వాసితుల కోరికలకనుగుణంగా తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించి తక్షణమే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తక్షణమే పూనుకోవాలని అన్నారు. ఈ క్రమంలో నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రజా పోరాటాలకు శ్రీకారం చుట్టాలని అందుకు నాందిగా గుర్తించిన సమస్యలపై మార్చి 12న మున్సిపల్ రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అధికారుల స్పందన బట్టి పోరాటాల రూపకల్పనకు పూనుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా కమిటీ సభ్యులు మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య యగ్గెని మల్లికార్జున్ నగర నాయకులు నలివెల రవి రాయినేని ఐలయ్య పరిమళ గోవర్ధన్ రాజు జటబోయిన నరసయ్య అనుమాండ్ల శివ అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రొబెల్ మోడల్ హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**గణపురంమార్చి, 8 (ప్రజాజ్యోతి):**
గణపురం మండల కేంద్రం లో ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పేరెంట్స్ ఈ వేడుకల్లో పాల్గొని వారు సమాజానికి ఎలా తోడ్పడాలి పిల్లల పట్ల ఎలా ఉండాలి విద్యార్థులను ఎలా తయారు చేయాలో తమ తమ ఉపన్యాసం ద్వారా తెలియపరిచారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ మహిళలు ఎక్కడ ఉంటే అక్కడ సరస్వతి సంపద ఉంటుందని మహిళలుగా పుట్టడం ఈరోజుల్లో అదృష్టం అని మహిళలకు ఈ రోజుల్లో ప్రభుత్వం పురుషులతో సమానంగా రిజర్వేషన్ కల్పించిందని మహిళలకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు కూడా మహిళ సంఘాల ద్వారా బస్సులను కూడా వాళ్లకి గిఫ్ట్ గా ఇవ్వడమైందని అలాగే మహిళలు ఎక్కడ ప్రతిఉంటే ఆ ఇల్లు సకల ఐశ్వర్యాలు కలిగి ఉంటుందని వారు కొనియాడారు పాఠశాల డైరెక్టర్ ఎల్ యాదగిరి మాట్లాడుతూ ఈ రోజుల్లో మహిళలు తమ పిల్లలను మంచి సత్ప్రవర్తన సద్బుద్ధి నేర్పించి సమాజసేవ దేశ సేవ దేశ అభివృద్ధి కొరకు మెరుగైన పిల్లలుగా తమ తల్లిదండ్రులు పిల్లలను తీర్చి దిద్దాలని మంచి మార్గాల్లో వెళ్లి దేశానికి మంచి పేరు తెచ్చే విధంగా ప్రపంచం గర్వపడే విధంగా చిన్నారులను పిల్లలను మహిళలు స్త్రీలు తల్లిదండ్రులు తయారు చేయాలని ఇంట్లో పిల్లలకి తల్లి ధైర్య సాహస నేర్పాలని ఇంటి పని చెప్పాలని తండ్రి చేసే పనులు చెప్పాలని బాధ్యత ఏ విధంగా మనం తయారు చేయాలి అని కోరారు.




ఇది మహిళా మూర్తుల ద్వారా సాధ్యమని ఉపన్యాసించడం జరిగింది డైరెక్టర్ ఎస్ జగయ్య మాట్లాడుతూ ఈరోజు మహిళాలకు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేయడమైందని చెప్పారు అనంతరం టీచర్స్ అందరు కూడా ఉపన్యాసించి పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉండేలా తీర్చిదిద్దారని వారంతా కొనియాడారు.

# మహిళలు మహాశక్తిగా ఎదగాలి

**ప్రజా ప్రభుత్వంలో మీరు భాగస్వాములు**
**సింగం ప్రశాంత్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు**



**నెక్కొండ మార్చి, 8(ప్రజాజ్యోతి):** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, ఆదేశాల మేరకు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, సూచన మేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా నెక్కొండ గ్రామపంచాయతీ ఆవరణ లో మహిళామూర్తులను సన్మానించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు మహాశక్తిగా ఎదగాలని మహిళలు స్వయం సమృద్ధి సాధించిన సమాజమే అభివృద్ధి చెందుతుందని మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించా లని,మహిళల స్వయం సాధికారత ,దిశగా సమాజం పునరంకితం కావాలని కోరుకుంటూ ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , గృహ లక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500లకి గ్యాస్,కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి మిషన్ – 2025,ఆర్టీసీ లో మహిళా సమైక్య సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి ద్వారా బస్సులకు యజమానులను చేసి వారిలో ఆర్థికవృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని ఇందిరమ్మ ప్రభుత్వం మహిళా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తూ దేశానికి తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుందని పథకాలను మహిళలందరూ వినియో గించుకుని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష. యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్. యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్. యూత్ కాంగ్రెస్ నాయకులు దుర్గాల అశోక్,ఎండి పాషా,వడ్డే సంతోష్, గ్రామపంచాయతీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం రెండు రోజులుగా సమాచారం లేకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన భర్త



**భీమదేవరపల్లి మార్చి, 8(ప్రజాజ్యోతి):** మహిళ అదృశ్యమైన ఘటన శనివారం మండల ంలోని కొత్తకొండలో చోటుచేసుకుంది. ఎస్సై సాయిబాబు కథనం మేరకు ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తకొండ గ్రామానికి చెందిన దయ్యాల స్వప్న (24) ఈనెల 7 న, ఇంటి నుంచి తన తల్లికి ఆరోగ్యం బాగాలేదని, చెప్పి తల్లి గారి ఇంటికి వెళ్తున్నానని భర్త సతీష్ తో చెప్పి వెళ్లింది. సాయంత్రమైనా అక్కడి నుండి ఫోన్ రాకపోవడంతో వాళ్ల నాన్న కూకటి ఓదెలుకు ఫోన్ చేసి ఆరాతీయగా తాను రాలేదని చెప్పారు. దాంతో బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోయింది. ఇంట్లో నుంచి వెళ్లేటప్పుడు ఆమె దగ్గర ఫోన్ కూడా లేదని, చామన చాయ రంగు గుండ్రటి ముఖ ము, గ్రీన్ సారీ కట్టుకొని వెళ్లిందని భర్త సతీష్ తెలిపా రు. ఆచూకీ తెలిసిన వారు సమాచారం అంది ంచాలని కో రారు. సతీష్ పోలీ స్ స్టేషన్లో ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి బాబు తెలిపారు.

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

**- మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్**




**పాలకుర్తి మార్చి, 8(ప్రజాజ్యోతి):** మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ లో శనివారం మహిళా కానిస్టేబుల్ అశ్విని, ఎస్సై లింగారెడ్డి భార్య నిర్మల దేవి, జెడ్ పి ఎస్ ఎస్ ప్రధానో పాధ్యాయురాలు శోభారాణి ని జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు గంటా రవీందర్ మాట్లాడుతూ సమాజంలో మహిళలని గౌరవించి నప్పుడే సమాజం ఉజ్వలంగా ఉంటుందని తెలిపారు. మహిళలు ఒక తల్లిగా చెల్లిగా బిడ్డగా సమాజ ఉన్నతికిపాటు పడుతు న్నారని, మహిళా లోకాన్ని సగౌరవంగా గౌరవించలని తెలిపారు. ఎంఈఓ నరస య్య, ప్రధానోపాధ్యాయులు నారగోని యాకయ్య, తమ్మి మధు, పోలీస్ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## అద్భుత నిర్మాణం కోటగుళ్ల దేవాలయం శిల్పసంపద ముగ్దుల్ని చేసింది

**- పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ విద్యార్థులు**



**గణపురం మార్చి, 8(ప్రజాజ్యోతి):** కోటగుళ్ళు దేవాలయ నిర్మాణం ఎంతో అద్భుతమని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాకతీయుల శిల్పకళ వైభవ సముదాయాన్ని (కోటగుళ్ల)ను శనివారం హైదరాబాదు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర, సాంస్కృతి, పర్యాటకశాఖ, తెలుగు శాఖ విద్యార్థులు 40 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎంఏ శ్రీనివాసన్, ఈ యాదగిరి గౌడ్ నేతృత్వంలో సందర్శించి అధ్యయనం చేశారు. చరిత్రను తెలుసుకోవడం వాటిని పరిరక్షించి భావితరాలకు అందించడం కోసం తాము రెండు రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాకతీయుల కట్టడాలను సందర్శించి అధ్యయనం చేస్తున్నట్లు ప్రొఫెసర్లు తెలిపారు. ట్రిపుల్ టి నగరం(టౌన్, టెంపుల్ ట్యాంక్) గా కాకతీయుల కాలంలో గణపురం వైభవోపేతంగా విలసిల్లిందని, కాకతీయుల నిర్మాణాల్లో ఘణపేశ్వరాలయ సముదాయం (కోటగుళ్ళు) ఎంతగానో ప్రాశస్త్యాన్ని పొందాయని, చారిత్రక గణపురం, గణపేశ్వరాలయ సముదాయం, గణప సముద్రాల చరిత్రను సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్, కోటగుళ్ల గైడ్ తాళ్లపల్లి యుగేందర్ గౌడ్ లు వారికి వివరించారు కోటగుళ్ల అపురూప శిల్ప సంపద తమ ఎంతో ముగ్ధుల్ని చేసిందని యూనివర్సిటీ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. మరోసారి కోటగుళ్లను సందర్శిస్తామని వారు ఈ సందర్భంగా అన్నారు.

## అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన :జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ,మార్చి, 8(ప్రజాజ్యోతి):** శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని శాఖలలో గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులందరికి, జిల్లాలోని మహిళందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్. సృష్టికి మూలం స్త్రీ అని, పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ, విజయాలు సాధిస్తు, ఉన్నత శిఖరాలకు చేరుతున్నారని, వారందరూ స్ఫూర్తి దాయకమన్నారు ఈనెల 10 సోమవారం న కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హల్ లో మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురంమార్చి, 8(ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రంలో రేపాక నరేష్ వెడ్స్ రాజేశ్వరి వివాహ రిసెప్షన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారు వారి వెంట గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్ కాంగ్రెస్ చోటేమియా మోతపోతుల శంకర్ మామిండ్ల మల్లికార్జున్ దూడపాక శంకర్ ఓదాకారు దుర్గయ్య పోశాల మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మట్వాడ పోలీస్ స్టేషన్లో ఘనంగా మహిళా దినోత్సవం



**వరంగల్ సిటీ,మార్చి, 8(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నగరంలోని మట్వాడ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న మహిళ అధికారులను ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో వరంగల్ ఏసిపి నందిరాం, మట్వాడ ఇన్స్పెక్టర్ టి గోపి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో కేక్ కట్ చేసి మహిళా సిబ్బందికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, అదేవిధంగా పోలీస్ డిపార్ట్మెంట్లో కూడా ప్రముఖ పాత్ర పోషిస్తూ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకు వస్తున్నారని కొనియాడారు. అనంతరం మహిళా పోలీస్ అధికారులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఎస్ విఠల్, కే నవీన్ కుమార్, డి సాంబయ్య, టి లచ్చయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభం : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ, మార్చి, 8(ప్రజాజ్యోతి): ఈ నెల 10 నుంచి ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభం కానుంది. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిన విషయం విధితమే. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి) ముగిసినందున తిరిగి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినతుల స్వీకరణ కార్యక్రమం ఈ నెల 10 సోమవారం నుంచి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని మెయిన్ కాన్ఫరెన్స్ లో, మండల స్థాయిలో కూడా యథావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని, తమ అర్జీలతో ఈ ప్రజావాణిని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా వైద్య శిబిరం



నర్సింహులపేట మార్చి, 8(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథకం( వెలుగు) కార్యాలయం పక్కన స్త్రీ శక్తి భవనం నందు 12-03-2025,న బుధవారం రోజున ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ శంకర హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది, కంటి పరీక్ష నిపుణులచే కంటికి సంబంధించిన అన్ని రకాల సమస్యలను పరీక్షించెదరు కావున మండలంలోని అన్ని గ్రామాలలో కంటి సమస్యలతో బాధపడుతున్నటువంటి వారు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాని పత్రికా సమావేశంలో వెల్లడించారు.

## ఎంజీఎం ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



నర్సంపేట/మార్చి, 8(ప్రజాజ్యోతి): నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం కోనాపురం శివారులో గురువారం రోజున ప్రమాదవశాత్తు చెన్నారావుపేట మండలం జీడిగడ్డ తండాకు చెందిన కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తాపడి ఒకరు మృతిచెందాగా ఇద్దరి పరిస్థితి విషమం,పలువురికి గాయాలు జరిగాయి. సంఘటన జరిగిన రోజు హైదరాబాద్ లో ఉన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఫోన్లో డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.నేడు ఎంజీఎం ఆస్పత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి మరింత మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ఆర్ ఎం ఓ అంబి శ్రీనివాస్, కేఎంసి ఆఫీస్ సూపరింటెండెంట్ ప్రమోద్ కుమార్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ఉన్నారు.

# అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**-నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



పర్వతగిరి, మార్చి 08 (ప్రజాజ్యోతి) పర్వతగిరి మండల పరిధిలోని జమాలపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గుపోసి,భూమిపూజ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత గ్రామానికి చేరుకోగానే పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళా అధికారులను మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చేందుకు ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి ఒక్కరికి సంక్షేమఫలాలు అందిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారులకు రూ. 5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందనుంది అని,ఈ నిధులను నాలుగు విడతల్లో ప్రభుత్వం అకౌంట్లో జమ చేస్తామని అన్నారు. ఇంటి నిర్మాణం స్థలం కలిగి ఉన్న కుటుంబాలకు మొదటి విడతలో అందజేస్తామన్నారు. ప్రాధాన్యత క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. సొంతింటి కల సహకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారని, ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరుచేస్తామని ఇండ్ల కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జడ్పీ సీఈఓ , అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కెనాల్ పై ప్రమాదాలు జరగకుండా తక్షణమే అధికారులు చర్యలు చేపట్టాలి..!

**-హెచ్ఆర్పిసిఐ రాష్ట్ర కార్యదర్శి బొమ్మల శంకర్**



సంగెం,మార్చి, 8(ప్రజాజ్యోతి): మండలంలోని తిగరాజుపల్లి గ్రామ పరిధిలోని ఎస్సారెస్పీ కెనాల్ మూలమలుపు వద్ద చాలా ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకున్న పాపాన పోలేదు. చాలామంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. ఈ ప్రమాదానికి మూల మలుపు ఉండటం వలన దాన్ని సరిగా అంచనా వేయకుండా వాహనాలు కెనాల్ లోపలికి దూసుకు వెళ్లడం జరుగుతుంది. అక్కడ ఎటువంటి ప్రమాద హెచ్చరిక బోర్డు గాని స్పీడ్ బ్రేకర్లు గాని లేనందున కొత్తగా వెళ్లేటువంటి ప్రయాణికులు అంచనా వేయకుండా కెనాల్ ప్రమాదా నికి గురవడం జరుగుతు న్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టవలసిందిగా ప్రయాణికులు ప్రజలు కోరుకుంటు న్నారు. శనివారం జరిగినటువంటి కార్యక్రమా లలో తండ్రి మరియు చిన్న బాబు పాప కారులో ప్రయాణిస్తూ కాలువలో పడిపోయి మరణించడం జరిగిన విషయము చాలా బాధాకర మైన విషయం. కావున నియోజకవర్గ ఎమ్మెల్యే మం డల అధికారులు ప్రయా ణికులకు ప్రమాదం జరగకుండా చూడవల సిన బాధ్యత తీసుకోవాల్సిం దిగా అధికారులను శంకర్ డిమాండ్ చేశారు.

## నిర్మల హైస్కూల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




గార్ల,మార్చి, 8(ప్రజాజ్యోతి): గార్ల మండల కేంద్రంలోని నిర్మల హైస్కూల్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి గార్ల మండల కేంద్రంలోని నిర్మల హైస్కూల్ లో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే ఈ మహిళా దినోత్సవాన్ని అందరం కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుకొని ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్మల హై స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ జిన్సీ తెలిపారు. ఈ సందర్భంగా సిస్టర్ జిన్సి మాట్లాడుతూ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థుల తల్లులను ఆహ్వానించి ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషదాయకమని తెలిపారు. ప్రపంచంలో ఒకరోజు మాకు కేటాయించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు కూడా మహిళలపై అనేక ఆకాంక్షల విధించకుండా స్వేచ్ఛగా వివిధ పనులను చేస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. మండల కేంద్రంలో మహిళలు అందరు కలిసి ఈ దినోత్సవం జరుపుకోవడం ఆనంద దాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ కొచ్చు తెరెసా, సిస్టర్ జీనా,సిస్టర్ లిస్సి,ఉపాధ్యాయులు నాగమల,సరిత,శిరోమణి,కరుణ,రమణా,లావణ్య,జోబి,సినీ అక్సా,నజియా,సుల్తానాపర్వన, సౌందర్య,రోషిని,మరియా సీజీ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికునికి పరామర్శ



దేవరుప్పుల,మార్చి, 8(ప్రజాజ్యోతి): మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన గొడిశాల శ్రీనివాస్ రోజువారి వృత్తిలో భాగంగా శనివారం మధ్యాహ్నం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో మోకుజారి జారీ కింద పడగా తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గొడిశాల శ్రీనివాస్ ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ ని అడిగి తెలుసుకున్నారు. వెంకట మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం శ్రీనివాస్ కు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ రోజుకు ఎక్కడో ఒకచోట తాడిచెట్టు నుండి పడి మరణించడం, అంగవైకల్యంగా అవడం దెబ్బలు తగులుతున్నాయని, ప్రభుత్వం రక్షణ కిట్లను తొందరగా అందించి కల్లుగీత కార్మికుల ప్రాణాలను కాపాడాలని, వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని కోరారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులు పరిధిల భాస్కర్, మండల అధ్యక్షుడు ఉప్పునుంతల అయోధ్య, టిసిఎస్ అధ్యక్షుడు కొడిశాల బిక్షపతి ,పెద్ద గోని శ్రీనివాస్, మామిండ్ల రమేష, కారు పోతుల నారాయణ, గైని నవీన్, పెద్ది రంజిత్, గుడిశాల యాదమ్మ,పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుంది

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట మార్చి, 8 (ప్రజాజ్యోతి):**
వర్ధన్నపేట మండలం కేంద్రం లోని వెంకట్రావు పల్లె (బొక్కల గూడెం) గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ సత్యా శారద దేవి శనివారం రోజున ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ని అధికారులను మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా సన్మానం చేశారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మాట్లాడు తూ.. .సొంతింటి కల సహకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారని, ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిం చామ న్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుంద న్నారు.బడుగు వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇల్లు అని, వీటి పట్టాల పేరు మహిళల పేరు మీదనే ఉంటాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరుచేస్తామని ఇండ్ల కోసం



ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక రెవెన్యూ పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి

**-ఎంపీ రవిచంద్ర**




**వరంగల్ సిటీ, మార్చి 8 (ప్రజాజ్యోతి):**
బాలబాలికలు చదువుతో పాటుగా క్రీడల పట్ల కూడా ఇష్టం పెంచుకోవాలని, క్రీడారంగంలో కూడా అవకాశాలు మెండుగా ఉన్నాయని, మంచి భవిష్యత్తు ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఆటలు ఆడడం, వ్యాయామం చేయడం, కరాటే శిక్షణ పొందడం వల్ల ఫిట్ నెస్ పెరుగుతుందని, మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం పెంపొందుతుందన్నారు. సాయిరామ్, శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం నిర్వహించిన స్పోర్ట్స్ కార్నీవాల్ -2025 కు ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్ యూసఫ్ గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, విద్యార్థుల్లో స్నేహభావం, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఇంత మంచి కార్నీవాల్ ఏర్పాటు చేసిన యాజమాన్యం అభినందనీయమన్నారు. తన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి వాలీబాల్ ఆటకు పెట్టింది పేరని, గ్రామానికి చెందిన వెంకట నారాయణ జాతీయ జట్టు కెప్టెన్ గా విశేష ప్రతిభ చూపారన్నారు. మన తెలంగాణకు చెందిన సాధుల మేఘన రైఫిల్ షూటింగ్, సిరాజుద్దీన్ క్రికెట్, నిఖత్ జరీన్ బాక్సింగ్, భద్రాచలం అమ్మాయి త్రిష, వరంగల్ నివాసి దీప్తి తమ ప్రతిభా పాటవాలతో అందరి మన్ననలు చూరగొంటున్నారని ఎంపీ వద్దిరాజు వివరించారు. వీరితో పాటు ప్రజ్ఞానంద, గుఖేష్, సానియా మీర్జా, గోపీచ ంద్, జ్వాల తదితర ప్రముఖ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా ఎదగాలని బాలబాలి కలకు ఎంపీ రవిచంద్ర ఉద్బోధ చేశారు. జీవితంలో ఉన్నతంగా స్థిరపడినా కూడా తల్లిదండ్రులు, విద్యాబు ద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గౌరవించాలని, మూలాలను మర్చిపోకుండా ముందుకు సాగాలని ఎంపీ వద్దిరాజు విద్యార్థులకు హితవు పలికారు. కార్నీవాల్ కు హాజరయ్యేందుకు స్టేడియంకు చేరుకున్న ఎంపీ రవిచంద్రకు విద్యార్థినీ విద్యార్థులు కవాతు చేస్తూ, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. తమ ఆటపాటలతో అందరిని అలరించారు, క్రీడలలో ప్రతిభ చూపిన వారికి ఎంపీ రవిచంద్ర బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఎంపీ వద్దిరాజు,ఆయన సన్నిహితులు రౌతు కనకయ్య,డిండిగాల రాజేందర్, వేములపల్లి వెంకటేశ్వరరావు,మంగళారపు లక్ష్మణ్ లను శ్రీరామ్, శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ రాజేశ్వరి, డైరెక్టర్ సాయినాథ్ నాయుడు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థినీ విద్యార్థుల చప్పట్లు, కేరింతలు, హర్షధ్వానాల మధ్య కార్నీవాల్ ఘనంగా జరిగింది.

# దేవాదుల కాల్వకు సాగునీరు అందించాలని ఎమ్మెల్యేకు రైతులు వినతిపత్రం

**వర్ధన్నపేట మార్చి, 8 (ప్రజాజ్యోతి):**
దేవాదుల డి -9 కాల్వ ద్వారా గర్మిళ్లపల్లి, ఉడుత గూడెం, కక్కిరాలపల్లి, ఇల్లంద, కడారి గూడెం ,పలు గ్రామాలకు దేవాదుల కాలువలు ఉన్నప్పటికీ సాగునీరు అందక రైతుల పొలాలు ఎండిపోయి బోర్లు వేసిన పడని పరిస్థితిలో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు కు ఇల్లంద గ్రామ రైతులు వినతి పత్రం సమర్పించారు. ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్నప్పటికీ సంవత్సరాలు గడిచిన దేవాదులకు నీరు అందగా రైతుల పంట పొలాలు ఎండుతుంటాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు దేవాదుల ఈ ఈ కి ఫోన్ ద్వారా ఫోన్లో మాట్లాడి కాల్వ నుంచి రైతులకు తక్షణమే నీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు అసలు కారణమేమిటని తెలుసుకున్నారు. ఇటువైపుగా కాలువలకు నీరు రాకపోవడానికి ప్రధాన కారణం కాలువలు మట్టితో కూడుకుపోవడంతో పాటు పైనుండి నీరు రాకుండా మధ్యలో వెంకటాపురం అయినవోలు నాగపురం వరకు కాలువలు నీరు రాకుండా అధికారులు మడికొండ ధర్మసాగర్ ఘన్పూర్, జానగాం ప్రాంతాలకు నీరు వెళ్లే విధంగా చర్యలు చేపట్టిన ఇటువైపు అయినవోలు వర్ధన్నపేట మండలాలకు నీరు సరిపోను లేవని కారణంతో అధికారులు పట్టించుకోక నిర్లక్ష్యానికి



కాల్వలు గురైనట్లు తెలవడంతో తక్షణమే నీరందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ రైతులు కలిసి దేవాదుల నీరు రాకపోవడానికి కారణం తెలుసుకోవడానికి, కాల్వ వెంట తిరిగి వారు పరిశీలించారు. అధికారులు సైతం చూడడంతో కాలువలు కూడుకపోయాయని మరమ్మతులు చేయాలని వారు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దు సత్యనారాయణ జిల్లా నాయకులు పోషల వెంకన్న గౌడ్ , బండవతపురం గ్రామ సర్పంచ్ రజిత సాయికుమార్, ఇల్లంద గ్రామ రైతులు ఛేటీ రమేష్, మునుకుంట్ల ఆనందం వెంకట మల్లు, సురేందర్, దేవేందర్ ,ఆబర్ల శ్రీను, సాంబరాజు, రాజు, కక్కిరాల పల్లి గ్రామ రైతులతోపాటు పలు గ్రామాలకు చెందిన రైతాంగం పాల్గొన్నారు.

# కాకతీయ కెనాల్ లో పడి బాలుడు గల్లంతు

**ఎల్కతుర్తి మార్చి, 8(ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ సలీం పాషా 19 సంవత్సరాల బాలుడు మలవిసర్జన చేయుటకు కాకతీయ కెనాల్ వద్దకు వెళ్లాడు కాలు జారడంతో కెనాల్ లో పడినట్లు స్థానికులు తెలియజేస్తు న్నారు సీసీ కెమెరా ఆధారంగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సీసీ కెమెరాలు ద్వారా వీక్షించారు కుటుంబ సభ్యుల ఆధారంగా కేసు



నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక సిఐఎస్ఐ ఏఎస్ఐ తదితరులు తెలియజేశారు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందించే విధంగా అధికారులు పోలీస్ శాఖ వారు చూడాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ గారు



**హసన్ పర్తి, మార్చి, 8(ప్రజాజ్యోతి):**
66వ డివిజన్ కేంద్రంలోని పెద్దమ్మ వినోద రవీందర్ గార్ల పుత్రుడు గణేష్ శిరీష ల రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ 66వ డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ వారితోపాటు సుజాత స్కూల్ ప్రిన్సిపల్, ఆకుతోట రాంబాబు,మాజీ వార్డ్ మెంబర్ మిసరగొండ సాంబయ్య, నాయకులు, కార్యకర్తలు మరియు సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# పాలకవర్గం కాంట్రాక్టర్ వైఖరికి నిరసనగా మత్స్యకారుల ఆందోళన




**గణపురం మార్చి, 8(ప్రజాజ్యోతి):**
గణప సముద్రం సరస్సు పాలకవర్గం, కాంట్రాక్టర్ వైఖరిని నిరసిస్తూ శనివారం సాయంత్రం మత్స్య కార్మికులు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. శనివారం గణప సముద్రం సరస్సు సొసైటీ పరిధిలోని మత్స్య కార్మికులు దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాలకవర్గం కాంట్రాక్టర్లు ఒకటై తమ పొట్టగొట్టాలని చూస్తున్నారని చెరువులో గతంలో ఉన్న చేపలను కాంట్రాక్టర్ తమతో పట్టించి అతి తక్కువ ధరకు తరలించేందుకు కుట్ర జరుగుతుందని కార్మికులు ఆరోపించారు. కాంట్రాక్టర్ పాలకవర్గం కనుసనల్లో చెరువులో వేసిన చేప పిల్లలు ఎదగలేదని కేవలం ఏడు నెలల్లో చేపలు పట్టడం సాధ్యం కాదని గతంలో ఉన్న చేపలని వారు తరలించుకుపోయే ప్రయత్నం చేస్తున్నారని మత్స్య కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వరప్రసాదంగా ఉన్న గణపసముద్రం సరస్సును కాంట్రాక్టర్ కు ధారాదత్తం చేయాలని చూస్తున్నారని. దీంతో వందలాది మత్స్య కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఇప్పటికే 7 నెలలుగా చేపల వేటకు వెళ్లక తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం నిర్ణయంతో మత్స్య కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ లు స్పందించి తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కార్మికులు విజ్ఞప్తి చేశారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం






ఎల్కతుర్తి మార్చి 8 (ప్రజా జ్యోతి)

ఎల్కతుర్తి మండలం శాంతినగర్ సెయింట్ ఆన్స్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రిటైర్డ్ పిటి రిజినాను ఘనంగా సన్మానించిన పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి ఉపాధ్యాయినీలు ఘనంగా సత్కరించారు. రెజీనా మాట్లాడుతూ. విద్యార్థినీలు క్రమశిక్షణతో చదువు పట్ల దృష్టి సారించాలని సోషల్ మీడియా ఇతర ప్రాలోభాలకు లోను కావద్దని మహిళా శక్తికి మించిన శక్తి లేదని అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినీలు స్కిట్లు, నృత్యాలు చేసి అందరిని ఆనందింప చేశారు ప్రిన్సిపాల్ ఉపాధ్యాయినీలను శాలా వ్రలతో బహుమతులు ఇచ్చి సత్కరించారు. సిస్టర్ సౌభాగ్య, సిస్టర్ రాణి, సిస్టర్ జ్యోతి, ఏ ప్రమీల, టి రేవతి, ఎం సుమాంజలి, అనిత, పి భవాని, ఎం శ్రావణి, నవ్య, సుమతి, హారతి, ఉషారాణి, మౌనిక, అన్నపూర్ణ, నీరజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా హుస్సేన్ నాయక్ జన్మదిన వేడుకలు



కొత్తగూడ మార్చి, 8(ప్రజాజ్యోతి):

కొత్తగూడ మండల కేంద్రం లో బీజేపీ గిరిజన మోర్చా వనభంధు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ. నవీన్ నాయక్ ఆధ్వర్యంలో జాతీయ ఎస్ టి కమిషన్ సభ్యుడు జాటోత్. హుస్సేన్ నాయక్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా బీజేపీ నాయకులు తో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా వనభంధు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ. నవీన్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని మచర్ల లో ఒక సామాన్య వ్యవసాయ రైతు కుటుంబంలో పుట్టిన హుస్సేన్ నాయక్ గారు ఎంతో కష్టపడి ఎదిగి, పుట్టిన గడ్డకు సేవ చెయ్యాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని రాజకీయాలకు వచ్చి మహబూబాబాద్ జిల్లా లో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేసి, భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి ఆశీర్వాదం తో జాతీయ ఎస్ టీ కమిషన్ సభ్యులు గా నియమితులై దేశ వ్యాప్తంగా గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్నారని, గిరిజన జాతి ప్రజల అభివృద్ధి కై కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు తోటకూరి. మధు, బోనాల. ప్రవీణ్ చారి, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వజ్జ. రవి, మండల నాయకులు బోడ. సుమన్ నాయక్, వెలుబెల్లి బూత్ అధ్యక్షులు బబ్లు, ఇంచాగుడం బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్ కు సత్కారం..




దామెర, మార్చి, 8(ప్రజాజ్యోతి):

దామెర పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్ అమూల్యను పరకాల ఏసిపి సతీష్ బాబు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాలువా మరియు జ్ఞాపిక తో సత్కరించారు. ఏసీపీ గారు మాట్లాడుతూ.. మహిళలు అన్నిరంగాల్లో ముందుకు రావాలని అన్నింటిలో రాణించాలని ఆయన సూచించారు. వీరి వెంట పరకాల రూరల్ సిఐ శ్రీ రంజిత్ రావు, పరకాల సిఐ క్రాంతి కుమార్, దామెర ఎస్సై శ్రీ అశోక్, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న, మహిళ సమానత్వ సాధనకై ఉద్యమించాలి

**- సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్**




నర్సంపేట/మార్చి, 8 (ప్రజాజ్యోతి):

పని గంటల తగ్గింపుకోసం, సమానత్వం కోసం, పని ప్రదేశంలో సౌకర్యాల కల్పన కోసం, పురుషులతో సమానంగా వేతనం కోసం 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో వేలాదిమంది యువతులు, మహిళలు విరోచితంగా పోరాడి కాల్పివేతకు గురై వీరనారీమణుల బలిదానంతో ప్రపంచవ్యాప్తంగా అనేక హక్కులు సాధించుకున్న మహిళలు ఆ స్ఫూర్తితోనే నేటికీ తమపై జరుగుతున్న దాడులు ,హత్యలు అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూఆనాడు సమానత్వం కోసం పోరాడి అమరులైన వీరవనితల బలిదానం రోజునే ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని ఈరోజు అంత అంతర్జాతీయంగా మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమైన రోజుగా నిలిచిందని అన్నారు. ఆకలి కడుపులతో చావడం కన్నా పోరాడుతూ చావడం మేలు అంటూ తెగువ ప్రదర్శించిన వీరనారీమణులు ఆనాటి అమరులు అని అన్నారు. భవిష్యత్తు పోరాటాలకు స్త్రీ జాతిని సహాయం చేసింది మార్చి 8 అని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే దేశంలో బాల్య వివాహాల నిషేధ చట్టం, ప్రత్యేక వివాహ చట్టం , వరకట్నం నిషేధ చట్టం , సమాన పనికి సమాన వేతనం చట్టం, కుటుంబ కోర్టు చట్టం, మహిళలను అసభ్యంగా చిత్రించటాన్ని నిరోధించే చట్టం, ఆస్తి హక్కులో సమాన హక్కు చట్టం, భ్రూణ హత్యల నిరోధక చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం, నిర్భయ చట్టం లాంటి అనేక చట్టాలు వచ్చాయని తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతూ రాణిస్తూ అందరికీ ఆదర్శంగా వంతంగా ఉంటున్నారని తెలియజేశారు. కానీ భారతదేశంలో వినిమయ సంస్కృతి పెరిగిన తర్వాత నూతన ఆర్థిక విధానాలు వచ్చిన ఫలితంగా మహిళలపై రోజురోజుకు దాడులు హత్యలు అత్యాచారాలు పెరిగాయని స్త్రీని దేవతతో సమానంగా పూజించే భారతావనిలో మహిళలపై వేధింపులు నిత్య కృత్యమయాయన్ని ఆవేదన వెలిబుచ్చారు. నిర్భయ లాంటి చట్టాలు ఉన్నా మహిళలపై నా దాడులు మాత్రం ఆగడం లేదని మహిళలు స్వేచ్ఛను కోరుకుంటే నిర్భయంగా ఎందుకు తిరగడం లేదని అన్నారు, ఆనాడు మనువాదము స్త్రీల యొక్క హక్కులను ఏ విధంగా హరించాలని చెప్పిన విధంగానే ఈనాటి మనువాదులు ఆ విధంగానే స్త్రీలను కించపరుస్తున్నారని విమర్శించారు. ప్రతిరోజు స్త్రీలు కుటుంబ హింస, లైంగిక హింస, రాజకీయ హింస, రాజ్యహింస ఎదుర్కొంటున్నారని అన్నారు. స్త్రీలను పండుగల పేరుతో విస్తృతంగా ప్రచారం చేస్తూ, పూజిస్తూ ఆ స్త్రీలపైనే దాడులు జరుగుతుంటే ఆ స్త్రీలపైనే దాడులు జరుగుతుంటే ఎందుకు పాలకులు అరికట్టలేకపోతున్నారని ప్రశ్నించారు. దేశంలో రోజురోజుకు మహిళలపై దాడులు పెరిగాయని కేంద్రంలోని బిజెపి పాలనలో ఒక 2023 -2024 సంవత్సరంలో నాలుగు లక్షల 70 వేల కేసులు నమోదు అయ్యాయని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు చాలా పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా స్త్రీ సమానత్వం కోసం, వారికి ఉన్న చట్టాల అమలు కోసం, వారి హక్కుల కోసం అందరూ ఐక్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ,సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు ఎండీ ఫరిదా, బిత్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, నాయకులు బి లక్ష్మి, గణిపాక ఇంద్ర, ఉదయగిరి సరిత జెట్టి విజయ లక్ష్మి, ఇప్ప సమత తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘన్పూర్ లో 16న జరిగే ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**- ముఖ్యమంత్రి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**




స్టేషన్ ఘన్పూర్ /జనగామ, మార్చి, 8 (ప్రజాజ్యోతి):

ఈ నెల 16వ తేదీ న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనపూర్ (స్టేషన్) పర్యటనకు రానున్న సందర్భంగా చేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆయా ప్రాంతాలు సందర్శించి తాసిల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ గ్రౌండ్స్ లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. త్వరగా స్థలాన్ని చదును చేయించాలన్నారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో డిగ్రీ కాలేజ్ నిర్మాణం పనులు చేపట్టవలసి ఉన్నందున అందుకు అనువైన స్థలాన్ని సందర్శించి పరిశీలిస్తూ వెంటనే పరిశుభ్రం చేయించాలన్నారు. తదనంతరం పాలకుర్తి రోడ్డు లోని శివునిపల్లిలో స్థలాన్ని సందర్శించి పబ్లిక్ మీటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల నిర్మాణ స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై మాట్లాడుతూ 800 కోట్ల రూపాయలతో ఘనపూర్ (స్టేషన్) నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, అధికారులు సమన్వయంతో పనులను వేగవంతం చేయాలన్నారు. యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బంజారా భవన్, సమీకృత రెవెన్యూ డివిజన్ కార్యాలయ సముదాయం, విద్యుత్ సబ్ స్టేషన్ లు, ఏడు మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్ళు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మంజూరైన రోడ్లకు, చిల్పూర్, వేలేరు మండలాల్లో ఎంపీడీఓ కార్యాలయలకు స్థల పరిశీలన చేసి పెట్టుకో వాలన్నారు. ఆర్ఎస్ ఘన్పూర్ స్టేషన్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు కాలువ నిర్మాణ పనులకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ప్రణాళికాబద్ధంగా తగిన అన్ని అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను చేపడుతూ మ్యాపులను రూపొందించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ ఏర్పాట్లను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డీఓలు గోపిరామ్, వెంకన్న, ఏసీపీ భీం శర్మ, ఆర్ అండ్ బి ఎస్. ఈ. వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్. ఈ. సుధీర్, విద్యుత్ శాఖ ఎస్. డిపిఒ స్వరూప, డి. డబ్ల్యూ ఓ ఫ్లోరెన్స్ , డిపిఒ స్వరూప, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి భారతీయుడు చూడవలసిన చిత్రం (సినిమా)-చావా

**-గణపురం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఊర నవీన్ రావు**



**గణపురం మార్చి, 8(ప్రజాజ్యోతి):**
గణపురం మండల కేంద్రం లో మాట్లాడుతూ హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు శంబాజి మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా తిసిన చావా చిత్రాన్ని తెలుగులో గణపురంలోని శ్రీ లక్ష్మీ శ్రీనివాస థియేటర్లో ప్రదర్శిస్తున్న సందర్భంగా శనివారం బిజెపి గణపురం మండల పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో మండలంలో ఉన్న గణపురం చెల్పూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 170 మంది విద్యార్థిని విద్యార్థులకు చావా సినిమా స్వంత కర్చులతో ఉచిత ప్రదర్శన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చావా మూవీ డైరెక్టర్ లక్ష్మణ్ ఉటేకేర్కు నా ప్రత్యేక కృతజ్ఞతలు దు రాక్రమణదారుడైన ఔరంగాజెబ్ మన మరాఠా యోధుడు శంబాజీ మహారాజును స్వరాజ్య పోరాటంలో ఏ విధంగా చిత్రహింసలు పెట్టి చంపాడో అదేవిధంగా స్వాతంత్రం వచ్చిన 70 ఏళ్లలో ఎంతోమంది వీరుల చరిత్రను దాచిపెట్టి దురాక్రమన దారులైన ఔరంగాజెబ్,మహమ్మద్ బిన్ తుగ్లక్, అక్బర్, బాబర్, షాజహాన్,లాంటి వారి చరిత్రను పాఠ్యపుస్తకాలలొ చేర్చి మన పోరాట యోధుల చరిత్రను దాచి పెట్టింది కాంగ్రెస్పార్టీ మన దేశ కేంద్ర మొట్టమొదటి విద్యా శాఖ మంత్రిని అరబ్ దేశాల నుండి తీసుకొచ్చి మన వీరుల చరిత్రపుటల్లో లేకుండా చేసింది దయచేసి స్కూల్ యాజమాన్యాలు తల్లిదండ్రులు మీ పిల్లలకు ఈ చిత్రం (సినిమాను)చూపించి హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ చేసిన పోరాటం పిల్లలకు తెలిసేలా చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజేవైఎమ్ కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బిజేవైఎమ్ జిల్లా అధ్యక్షులు గాలిఫ్, బీజేపీ మండల నాయకులు చెలమల్ల ప్రవీణ్ మాదాసు మొగిలి దుగ్గుశెట్టి పున్నం చందర్, వడ్డెం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య మహిళా కార్మికులను సత్కరించిను ఎస్సై మాలోత్ సురేష్



**నర్సింహులపేట మార్చి, 8(ప్రజాజ్యోతి):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ మహిళా సిబ్బందిని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోత్ సురేష తన కార్యాలయంలో సిబ్బందితో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఎంతో గొప్పవారిని వారిని గౌరవించుకోవడం మన భారతీయ సాంప్రదాయం అని అన్నారు. ప్రస్తుత సమాజంలో వారికి సమచితమైన స్థానాన్నిస్తూ అందరూ మెరగాలన్నారు. భవిష్యత్తు తరాలు బాగుండాలంటే అందుకు అమ్మ కారణమని, అమ్మ తన కుటుంబాన్ని పిల్లలను ఎన్నో విలువలతో కూడిన జ్ఞానాన్ని అందిస్తూ భవిష్యత్ తరాలకు వారి యొక్క స్ఫూర్తిని పంచే స్త్రీలు ఎంతో గొప్పవారన్నారు. ప్రపంచాన్ని పరిపాలించే స్థాయికి మహిళ మేధోశక్తి ఉండటానికి కారణం కూడా మరో మహిళ అని గుర్తు చేశారు.

**బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో...**
బి.ఆర్.ఎస్ నర్సింహులపేట గ్రామశాఖ ఆధ్వర్యంలో పారిశుధ్య మహిళా కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండల మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్ మాట్లాడుతూ మహిళలు సమాజంలో దివి నుంచి భువి వరకు సగభాగమని సృష్టికి మూలం స్త్రీ అని స్త్రీలను గౌరవించడం మనకు గర్వకారణం అని పేర్కొన్నారు . గ్రామ శాఖ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్ మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న మాజీ వార్డ్ నెంబర్లు మదార్ పెండెం యాదగిరి కారోబార్ బేతమల్ల రమేష్ గ్రామపంచాయతీ సిబ్బంది గుర్రాల వెంకటయ్య యాకయ్య, శంకర్ రామ్మూర్తి రమేష్ సోమన్న వెంకన్న పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

**మహిళలకు సన్మానం**
**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి**
**అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి**



**నర్సంపేట/మార్చి, 8 (ప్రజాజ్యోతి):**
నర్సంపేట పురపాలక సంఘ కార్యాలయంలో ఈ. జోనా మున్సిపల్ కమిషనర్ నర్సంపేట అధ్యక్షతన పురపాలక సంఘ కార్యాలయంలో 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా సమావేశం ఏర్పాటు చేయనైనది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంధ్య రాణి ఆదనపు జిల్లా కలెక్టర్ వరంగల్ (లోకల్ బాడిస్), పురపాలక సంఘ నర్సంపేట ప్రత్యేక అధికారి,ఇట్టి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోకి ముందుకు రావాలంటే విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాల్లో సరైన భాగస్వామ్యం అనేది తప్పనిసరి. సమాజంలో ఒక మహిళను బలపరిస్తే ఆమె ఒక కుటుంబాన్ని బలపరుస్తుంది ఒక కుటుంబం బలంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుంది అనే నినాదంతో మనందరం ముందుకు వెళ్ళినప్పుడే ఈ సమాజంతో ఆనందంగా ముందుకు వెళుతుంది. అలాగే మహిళలు కుడా వారి కలలను నిజం చేసుకునేందుకు ముందుకు సాగాలి తెలిపినారు.. అలాగే ప్రభుత్వపరంగా వచ్చేటువంటి మహిళా శక్తి క్యాంటీన్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరియు ఇట్టి కార్యక్రమంలో పారిశుధ్య మహిళా కార్మికులను, మహిళా ఉద్యోగులు మరియు ఎస్. హెచ్.జి. సభ్యులు, ఆర్.పి లను సన్మానించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఈ. జోనా మున్సిపల్ కమిషనర్ నర్సంపేట, రేణుక డీ.ఎం.సీ, వహీదా, ఏ.డి.యం.సి, అన్ని విభాగాల్లో పనిచేసే ముఖ్య అధికారులు, వార్డు ఆఫీసర్స్, ఎస్.హెచ్.జి. సభ్యులు, ఆర్.పి.లు, పురపాలక సంఘం సమస్త సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# రెడ్ క్రాస్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**హనుమకొండ జిల్లా ప్రతినిధిమార్చి, 8(ప్రజాజ్యోతి):**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ పాలకవర్గం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనంతో ప్రారంభమైంది. డాక్టర్ విజయచందర్ రెడ్డి మాట్లాడ ుతూ, ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా "చర్యను వేగవంతం చేయండి" అనే ప్రచార థీమ్‌తో జరుపుకుంటున్నామని, ఇది లింగ సమానత్వం మరియు మహిళా సాధికారతకు తక్షణ చర్యల అవసరాన్ని సూచిస్తుందని చెప్పారు. మహిళా ఉద్యోగులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నర్సంపేట డిపోలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుక

**శుభాకాంక్షలు తెలిపిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ**



**నర్సంపేట/మార్చి, 8(ప్రజాజ్యోతి):**
నర్సంపేట ఆర్టీసీ డిపోలో మహిళా ఉద్యోగులు అందరితో కలిసి డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ ఆటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సువర్ణ, బాల వికాస సంస్థ ప్రతినిధులు, రెగ్యులర్ గా బస్సులో ప్రయాణం చేసే మహిళా ప్రయాణికులు రమ్య, కమల బాయ్ తో కలిసి మహిళా ఉగ్యోగులు అందరు కలిసి కేక్ కట్టింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఆటల పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, ఎం ఎఫ్ ప్రభాకర్, సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి, (ప్రజాజ్యోతి):**
ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా ముఖ్య అతిథిగా పాల్గొని ఈ వేడుకల్లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు పరిపాలన విభా గం మహిళా అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. మహిళా పోలీస్ అధికారులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**రఘునాథపల్లి, మార్చి, 8 (ప్రజాజ్యోతి):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ మర్కాల యాదిరెడ్డి గారి జన్మదిన సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమ చైర్మన్ లయన్ మర్కాల శైలజా యాదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, గ్రామ పంచాయితీ లో పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లయన్ మర్కాల యాదిరెడ్డి మాట్లాడుతూ ఈ అనంత విశ్వంలో మహిళా మూర్తులు తల్లి గా, చెల్లిగా, అర్ధాంగి గా మరియు వివిధ వృత్తుల్లో పని చేస్తూ అన్ని రంగాల్లో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా ఉంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కె ప్రదీప్ కుమార్ కోశాధికారి కోళ్ళ రాజు పూర్వ అధ్యక్షులు శంకర్ రెడ్డి సభ్యులు కృష్ణ కుమార్, రహీం, శ్రీనివాస్ కదారి, మహేందర్ రెడ్డి, మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.